వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
గురువారం, 7 మార్చి, 2024

## మాకు ఓసి వద్దు సొంత ఇంటి కళే ముద్దు



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 06 2024 (వాయిస్ టుడే) : బుధవారం మాదారం గ్రామానికి వచ్చిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కి మాదారం ప్రజలు, నాయకులు వినతి పత్రం ఇచ్చారు. ఎన్నో ఏళ్ల నుండి సింగరేణి క్వార్టర్లలో నివసిస్తున్న ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని మా ఊరు లో ఓపెన్ కాస్ట్ లో వెలికి తీసే మట్టి పోయకుండా చూసి మా ఊరు ను బ్రతికించాలని కోరారు. అదే విధంగా "మాకు ఓసి వద్దు, సొంత ఇంటి కళే ముద్దు" అనే నినాదాన్ని తెలియజేస్తూ ఊరిలో నివసిస్తున్న వారందరికీ న్యాయం చేయాలని కోరారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని తెలియజేశారు.

## ఎమ్మెల్యే గడ్డం వినోద్ పర్యటన



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చి 06 2024 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు పట్టణ అధ్యక్షుడు ముచ్చర్ల మల్లయ్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ గురువారం 11 గంటలకు బెల్లంపల్లి మున్సిపాలిటీ లో జరుగు బడ్జెట్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించనున్నారని తెలిపారు.

## దత్తపీఠంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంకురార్పణ

### ధ్వజారోహణం చేసిన మాజీ సర్పంచ్ దత్తు...



మక్తల్ మార్చ్ 06 వాయిస్ టుడే ప్రతినిధిబీ మఖ్తల్ మండలం లోని పసుపుల వద్ద పవిత్ర కృష్ణా నది ఒడ్డున వెలసిన శ్రీ పాద శ్రీ వల్లభాపురం దత్తక్షేత్రం లో బుధవారం రోజు మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. క్షేత్ర స్థాపకులు శ్రీ శ్రీ శ్రీ స్వామి విఠలానంద సరస్వతి మహారాజ్ (విఠల్ బాబా) దివ్య ఆశీస్సులతో శ్రీశ్రీశ్రీ దత్తాత్రేయ స్వామి మహాసంస్థాన పీఠం దత్త క్షేత్రం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది మాదిరిగానే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు (జాతర) ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాలు సందర్భంగా దత్త క్షేత్రాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూలల నుండి కాకుండా ఆంధ్ర ప్రాంతం నుండి పెద్ద ఎత్తున భక్తుల తరలివస్తుండటం తో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. బుధవారం రోజు శివాలయం వద్ద అర్చకులు రాఘవేంద్ర ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు ధ్వజారోహణంతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ జరిగింది. మాత నిరంజన , నిత్య పూర్ణానంద స్వామి , ఆలయ కమిటీ సభ్యులు పసుపుల గ్రామ మాజీ సర్పంచ్ దత్తు ధ్వజారోహణం చేసి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ గావించారు. శిఖర కలశ పూజ ,అఖండ జ్యోతి వెలగించారు .బ్రహ్మోత్సవాల్లో భాగంగా 7న గురువారం రోజు తెల్లవారుజామున స్వామివారికి మహా రుద్రాభిషేకం, 8న శుక్రవారం రోజు మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెల్లవారుజామున మహా రుద్రాభిషేకం,అలంకరణ, మహా మంగళహారతి సాయంత్రం 6:00 గంటలకు రథోత్సవ వేడుకలు వైభవంగా జరగనున్నాయి.అనంతరం దీపతోరణం , రాత్రి 11 :30 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం జరగనుంది .9వ తేదీ శనివారం ఉదయం 10:00 గంటలకు శివపార్వతుల కళ్యాణ మహోత్సవం జరగనుంది.12న రేణుక మాత బోనాల కార్యక్రమం జరగనుంది. మహాశివరాత్రి జాగరణ సందర్భంగా శుక్రవారం రాత్రి శ్రీ మంజునాథ స్వరమాధురి బృందం చిన్నారి ఎకె.హాసిని రెడ్డి బృందంచే అన్నమాచార్యుల ,రామదాసు జానపద భక్తి సంకీర్తనల గ గానకచేరి ఉంటుందని అదేవిధంగా వాజాగ్ వారిచే ఢీ.జూ. డ్యాన్స్ బేబీ డ్యాన్స్ సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు దత్తు తెలిపారు .ఈ వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు. ద్వజారోహణ కార్యక్రమంలో స్వామి శ్రీ నిత్యాపూర్ణానందస్వామి,నిరంజన మాతాజీ ,ఎంపిపి పసుపుల వనజదత్తు , అర్చకులు రఘు, కమిటీ సభ్యులు చిట్యాల లక్ష్మణ్,కర్ని జగదీష్,ముస్లాయిపల్లి లక్ష్మణ్ గౌడ్ , రంగారెడ్డి , నాగేష్ ,వెంకటేష్,కర్ని చక్రధర్ , పి.శీను , అంజి, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్



మక్తల్ మార్చ్ 6 వాయిస్ టుడే ప్రతినిధి: ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె ఆంజనేయులు కుమారుని జన్మదిన వేడుకల్లో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ పాల్గొని చిన్నారి బాలుని ఆశీర్వదించారు బుధవారం స్థానిక శ్రీ పడమటి అంజనేయ స్వామి దేవాలయం ఆవరణములో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆలయ అర్చకుడు అరవింద చారి ప్రత్యేక పూజలు నిర్వహించి చిన్నారి బాలుని ఆశీర్వదించి తల్లిదండ్రులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి నరసింహ గౌడ్ ను భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కే అంజనేయులు కుటుంబ సభ్యులతో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు చందపుర అశోక్ కుమార్ గౌడ్ బండారి ఆనంద్ బండారు మల్లేష్ ఎల్లిగండ్ల బాలప్ప శివరాజ్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ అంటే బిల్లా, రంగా సమితి

### హరీష్ బిల్లా.. కేటీఆర్ రంగా

### నేను గదిలో ప్రధానికి వినతిపత్రం ఇవ్వలేదు

### నిండు సభలో అడిగాను

### పాలమూరు సభలో సీఎం రేవంత్ రెడ్డి



వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా మార్చి 6 : పాలమూరు /నేను గదిలో ప్రధాని మోదీకి వినతిపత్రం ఇవ్వలేదని, నిండుసభలో ఇచ్చానని సీఎం రేవంత్? రెడ్డి పరోక్షంగా బీఆర్?ఎస్?పై విమర్శలు చేశారు. పాలమూరులో నిర్వహించిన ప్రజా దీవెన సభలో సీఎం రేవంత్? రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. పదవులు శాశ్వతం కావు కార్యకర్తలే కాంగ్రెస్?కు ముఖ్యమని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. అప్పట్లో పాలమూరు బిడ్డ బూర్గుల రామకృష్ణారావును దివంగత ప్రధాని నెహ్రూ ముఖ్యమంత్రిని చేశారని గుర్తు చేశారు. తాను తండ్రి పేరు చెప్పుకుని రాజకీయాలు చేయట్లేదని అన్నారు. పాలమూరులో నిర్వహించిన ప్రజా దీవెన సభలో సీఎం రేవంత్? రెడ్డి పాల్గొన్నారు. ఈ భారీ బహిరంగ సభలో మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్?రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పాలమూరు పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థి వంశీచందర్?, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్? రెడ్డి మాట్లాడుతూ ఎందుకు నీకు, ఈ రాజకీయాలని చాలా మంది నాతో అప్పుడు అన్నారని నాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. మొదటిసారి జడ్పీటీసీగా నన్ను పాలమూరు ప్రజలు గెలిపించారన్నారు. మా తాతలు, ముత్తాతలు సీఎంలు కాదు, నాకు కోట్ల రూపాయలు ఇవ్వలేదని తెలిపారు. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించానని వివరించారు. నా పూర్వీకులు రాజకీయ నాయకులు, సీఎంలు కాదని తెలిపారు. "మీరే నన్ను 2007లో ఎమ్మెల్యే చేశారు. 2014లో నన్ను మళ్లీ గెలిపించారు. మల్కాజ్‌గిరి గెలుపుతోనే సోనియాగాంధీ నన్ను పీసీసీ అధ్యక్షుడిగా చేసింది. రాష్ట్ర అభివృద్ధిపై సభా ముఖంగా పీఎంను నిలదీశాను. ప్రధానికి ఎందుకు వినతిపత్రాలు ఇచ్చారని కొందరు మాట్లాడుతున్నారు. నేను గదిలో వినతిపత్రం ఇవ్వలేదు, నిండు సభలో అడిగాను. అతిథి మన రాష్ట్రానికి వస్తే గౌరవించడం మన ఆచారం. విజ్ఞతతో కూడని వినతిపత్రాలు దేశ ప్రధానికి ఇచ్చా." బీఆర్?ఎస్ అంటే బిల్లా, రంగా సమితి అని హరీశ్?రావు, కేటీఆర్?ను చూస్తే బీఆర్?ఎస్? బిల్లా, రంగా సమితి అనిపిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్? విమర్శించారు. అధికారం పోగానే బీఆర్?ఎస్? నేతలు మతిభ్రమించి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలోని మోదీతోనైనా, రాష్ట్రంలోని కేడీతోనైనా కొట్లాడతానని మాటిచ్చారు. పాలమూరును అభివృద్ధి వైపు నడిపించే బాధ్యత నాది అని సీఎం అన్నారు. తెలంగాణ ప్రజల కష్టాలు తొలగించేందుకు సోనియా గాంధీ రాష్ట్రం ఇచ్చారన్నారు. "2024 నుంచి 2034 వరకు రాష్ట్రంలో కాంగ్రెస్? ప్రభుత్వమే ఉంటుందని, టీడీపీ, కాంగ్రెస్?, బీఆర్?ఎస్? పార్టీలు పదేళ్ల చొప్పున ఈ రాష్ట్రాన్ని పాలించాయి. కాంగ్రెస్? కూడా పదేళ్లు అధికారంలో ఉండి తీరాలి. ఈ ప్రభుత్వాన్ని కూలదోసే దమ్ము ఎవరికీ లేదు. ఎవరైనా తోక జాడిస్తే కత్తిరించే కత్తెర నా చేతిలోనే ఉంది. కేడీ, మోదీ కలిసి ఎస్సీలకు అన్యాయం చేశారు. రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు గెలిపించేంత వరకు కార్యకర్తలు విశ్రమించవద్దు. పాలమూర-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇస్తామని మోదీ హామీ ఇచ్చారు. పదేళ్లు గడిచినా ప్రధాని మోదీ తన హామీని నెరవేర్చలేదు. రాష్ట్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురాని బీజేపీ నేతలకు ఓటు అడిగే హక్కు లేదు. విమర్శించారు ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## డిజె సౌండ్స్ నిర్వాహకులకు ఆంక్షలు విధించిన పోలీస్ శాఖ

మందమర్రి మార్చి 6 (వాయిస్ టుడే) మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని డిజె సౌండ్స్ నిర్వాహకులకు బుధవారం సిఐ శశిధర్ రెడ్డి ఆంక్షలు విధించారు. పార్లమెంట్ ఎలక్షన్ దగ్గర పడుతున్న వేల ఎలాంటి అనుమతుల లేకుండా ఎలక్షన్లకు డిజె సౌండ్స్ నిర్వహించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, 10 గంటల లోపే పెళ్లిళ్లకు డిజె సౌండ్ ఉపయోగించు కోవాలని తెలిపారు.

## బెదిరించి బలవంతపు భూ కబ్జా చేసి, ప్రహరీ గోడకు ఉన్న సిమెంటు ప్లేట్స్ ధ్వంసం చేసిన కేసులో మరొకరి అరెస్ట్ రిమాండ్

### - కామారెడ్డి డిస్పి నాగేశ్వరరావు

కామారెడ్డి బ్యూరో మార్చ్7 (వాయిస్ టుడే) బెదిరించి బలవంతపు భూ కబ్జా చేసి, ప్రహరీ గోడకు ఉన్న సిమెంటు ప్లేట్స్ ధ్వంసం చేసిన కేసులో మరొకరి అరెస్ట్ రిమాండ్... దేవునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బెదిరించి బలవంతపు భూ కబ్జా చేసి, ప్రహరీ గోడకు ఉన్న సిమెంటు ప్లేట్స్ ధ్వంసం చేసిన కేసులో ఇదివరకే నలుగురు అరెస్టు చేసి పంపడం జరిగింది. బుధవారం తేదీ 06.03.2024 న దేవునిపల్లి కి చెందిన ఉరుదొండ రవికుమార్ తండ్రి రాజయ్య 41, అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగింది. ఇప్పటివరకు ఈ కేసులో అయిదుగు రిమాండ్ పంపడం జరిగిందిని కామారెడ్డి డియస్పి నాగేశ్వరరావు తెలిపారు. ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడిన, ఎవరినైనా భూముల విషయంలో బెదిరించిన ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టరిత చర్యలు తీసుకుంటామని అయన హెచ్చరించారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం...

కామారెడ్డి బ్యూరో మార్చ్ వాయిస్ టుడే: బుధవారం ఉదయము 9 గంటలకు కామారెడ్డి జిల్లా కోర్టు ప్రాంగణంలో, జిల్లా జడ్జి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ర్యాలీ, నిజాంసాగర్ ఎక్స్ రోడ్ వద్ద మీటింగ్ ఉంటుందని కామారెడ్డి పట్టణ సి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.



## కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం ఆకస్మికంగా తనఖి చెసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

కామారెడ్డి బ్యూరోమార్చి 6 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. శానిటేషన్ సిబ్బంది నిత్యం పరిసరాలు పరిశు భ్రంగా ఉంచడానికి కృషి చేయాలని సూచించారు. ఆస్పత్రిలోని వివిధ వార్డులను పరిశీలించారు. రోగులు వ్యర్థ పదార్థాలను చెత్త డబ్బాలోనే వేయాలని చెప్పారు. శానిటేషన్ ఏజెన్సీ పనులను ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని సూచించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆర్ ఓ ప్లాంట్ నుంచి వచ్చే వృధా నీటిని ఇతర పనులకు వినియోగించాలని చెప్పారు. కొత్త గదుల నిర్మాణం వద్ద ఉన్న ఇసుక, కంకర ను తొలగించి రోడ్డును లెవెల్ చేయాలని తెలిపారు. పనికిరాని వస్తువులను తీసివేయాలని సూచించారు. మార్చురిగదిని పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. రాజీవ్ నగర్ లోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న మందుల వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్...

### - దోమకొండ ఎస్పై గణేష్....

దోమకొండ మార్చ్6 వాయిస్ టుడే: కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను మైనింగ్ శాఖకు అప్పగించినట్లు దోమకొండ ఎస్ఐ గణేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి పట్టణం నుండి దోమకొండ మండల పరిధిలోని ముత్యంపేటకు అక్రమిస్తే రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను ముత్యంపేట దోమకొండ శివారులో పట్టుకొని జిల్లా మైనింగ్ శాఖకు అప్పగించినట్లు ఎస్పై గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అనుమతులు లేకుండా, అక్రమంగా అక్రమ, ఇసుక, మొరం, మట్టి, భూగర్భ జలాలను అడుగంటి పనులు ఎవరైనా చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అక్రమాలను పోలీస్ శాఖకు తెలిపిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన వెల్లడించారు.

## సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి



సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలనిస్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను తాటికొండ రాజయ్య ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు.ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంటి ముదిరాజ్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు స్రవంతి,ఆర్టీఐ ఉమ్మడి వరంగల్ జిల్లా యువజన అధ్యక్షులు నమిండ్ల హరీష్, వరంగల్ జిల్లా యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కెల్లి పవన్ కళ్యాణ్, వరంగల్ జిల్లా యువజన ఉపాధ్యక్షులు మంద ప్రవీణ్, బోయిని నగేష్ సురేష్, మనోజ్, అరుణ్ కుమార్, సిలువేరు సురేష్,విష్ణు,సంధ్య,భోగం స్వామి తదితరులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ 'ఈస్ట్' సక్సెస్...

### ఫలించిన కొండా దంపతుల వ్యూహం

బుధవారం గాంధీ భవన్ లో మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో, టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు గ్రేటర్ వరంగల్ పై మంత్రి కొండా సురేఖ, మురళీధర్ రావు దంపతులు పూర్తిస్థాయి పట్టు సాధించారు. గత కొంతకాలంగా కొండా దంపతులు అమలు చేస్తున్న ఆపరేషన్ 'ఈస్ట్' వ్యూహానికి గాంధీ భవన్ చేరికలు మంచి ముగింపునిచ్చాయి. బుధవారం గాంధీ భవన్ లో మంత్రి కొండా సురేఖ సమక్షంలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కు చెందిన 11 మంది బీఆర్ఎస్ కార్పొరేటర్లు, నలుగురు (4) మాజీ కార్పొరేటర్లు, 12 డివిజన్ల బీఆర్ఎస్ అధ్యక్షులు, ఇతర నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో 21 డివిజన్ కార్పొరేటర్ ఎం.డి. పుర్కాన్, 38వ డివిజన్ కార్పొరేటర్ బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత, 18వ డివిజన్ కార్పొరేటర్ వస్కుల బాబు, 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని భాస్కర్, 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు కుమార్, 24వ డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్విని శిరీష్, 27 వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్, 33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, 13 వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి బీ మాజీ కార్పొరేటర్లు బైరబోయిన దామోదర్, జారతి రమేష్, నాగపూరి కల్పన సంజయ్, మేడిది రజిత మధు, బిఆర్ఎస్ పార్టీ 12 డివిజన్ల అధ్యక్షులు, గౌడ సొసైటీ చైర్మన్ మంద శ్యామ్, సీనియర్ నాయకులు తోట హరీష్, ఐనవోలు ఎంపిటిసి శంకర్ రెడ్డి, హసన్ పర్తి ఎంపిపి సునీతా రాజు తదితరులున్నారు.